# జీవన్మృతుడు

శ్రీ దుప్పాటి చిరంజీవి

మా క్లాసుమేట్ సుబ్బారావు నా రూముకు రాత్రి తొమ్మిది గంటలప్పుడు వచ్చి అకస్మాత్తుగా "నేను ప్రేమిస్తున్నానురా!" అన్నాడు. సుబ్బారావు తమాషా కంటున్నాడని "ఎవర్నిరోయ్, కొంపదీసి పాలు పోసే గొల్లదాన్నిగాని, గోంగూర అమ్మే కోటమ్మ మీదకుగాని మనసు పోయిందా యేం?" అన్నాను.

వాడు సీరియస్‌గా "నీకన్నీ ఎగతాళిరా! నిజంగా నా హృదయపూర్వకంగా నేను 'సరళ'ను ప్రేమిస్తున్నాను. ఆమె లేకపోతే నా జీవితం ఎడారి అవుతుంది" అన్నాడు.

మానవులు ఎందుకు ప్రేమిస్తారో వాళ్ళకే అర్థంగాదు. ప్రేమకు సమయాసమయాలంటూ వుండవు. కొందరు నిష్కారణంగా ప్రేమిస్తారు. ఈ ప్రేమను గురించే ప్రపంచంలో పెద్ద, పెద్ద కావ్యాలు వెలువడ్డాయి. కాని ప్రేమను యింతవరకెవ్వరూ సరిగా నిర్వచించలేక పోయారు.

నాకు 'ప్రేమ' గురించి ఎటువంటి అభిప్రాయమూ లేదు. దానిమీద అపనమ్మకే ముందేమో! ఇక సుబ్బారావు ప్రేమిస్తున్నాడంటే, ఎలా నమ్మకుండా వుండేది. విశ్వామిత్రుడంటి తపోధనుడే స్త్రీలకు లొంగాల్సిన గతి పట్టింది. ఇక మన సుబ్బారావు సంగతి చెప్పాలా?

సుబ్బారావు అమాయకుడు. హైస్కూలు చదువు ఏదో పల్లె పట్టణంగాని వూళ్ళో చదివి, కాలేజీలో అడుగుపెట్టాడు. ఇంకా పట్టణవాసపు బ్రతుకులకు అలవాటుపడలేదు. వాడు ప్రేమను గురించి పుస్తకాల్లో చదివాడు. అదే జీవితంలో కూడ సంభవమని అనుకొని వుంటాడు. 'సరళ' అంటే మా కాలేజి బ్యూటీ. ఆమె అందరితోను చాల 'సోషల్'గా వుంటుంది. ఆమెకు ఎవ్వరూ దొరక్క వీడ్నే ప్రేమించిందా? అని నాకు అనుమానం కల్గింది.

"ఆమే నిన్ను ప్రేమించిందా? నీవు ఆమెను ప్రేమించావా?" అన్నాను.

"ఆమె నన్ను ప్రేమించింది. లేకపోతే అప్పుడప్పుడూ క్లాసులో నావైపు చూచి ఆమె ఎందుకు నవ్వుతుంది? నిన్న గంటసేపు మే మిద్దరం అన్ని విషయాల గురించి మాట్లాడాము. ఇది ప్రేమకు నాంది కాదంటావా?"

"నాందో, తుదో గాని మాట్లాడితే నే ప్రేమని ఎట్లా అనుకొంటాం? ఆమె అందరితోనూ చనువుగా మాట్లాడుతుందిగదా?"

"ఆమె ప్రేమిస్తుందని నా హృదయం చెప్తుందిరా. ప్రేమించే వాళ్ళ హృదయం ఎదుటివారి ప్రేమను ఇట్టే పసిగట్టగలదని నే నెక్కడో చదివాను. ఇక అనుమానానికి తావంటూ లేదు. పైగా నేను క్లాసులో తెలివిగల వాళ్ళలో ఒకణ్ణని, చదివితే తేలిగా క్లాసొస్తుందని, నన్ను బాగా చదవమని సలహా యిచ్చింది. తెలివిగల వాళ్ళను స్త్రీలు ప్రేమిస్తారనే సంగతి మరిచి పోయావా?"

సుబ్బారావు అమాయకుడని ముందే చెప్పానుగదూ. ఇక అతనితో వాదించి ప్రయోజనం లేదు. ఆమె ప్రేమిస్తున్నదన్న భావం సుబ్బారావు హృదయంలో ఎందుకు గాఢంగా నాటుకపోయిందో నాకు అర్థంగాలేదు. కాని ఎప్పటికైనా ఈ అపదలోంచి సుబ్బారావును తప్పించాలనుకొన్నాను. సరళ శ్రీమంతుల ఏకైక పుత్రిక. ఆమె ప్రేమించడానికి పూటకు గతిలేని సుబ్బారావే దొరికాడా? ఇతణ్ణి ఆమె వివాహం చేసుకొంటుందా? వాళ్ళ తల్లి దండ్రులు ఈ వివాహానికి సమ్మతిస్తారా? నిజంగా సరళ సుబ్బారావును ప్రేమిస్తుందేమో! నేను ఏ నిర్ణయానికి రాలేకపోయాను.

కొన్ని రోజుల తర్వాత సుబ్బారావు హఠాత్తుగా కవి అయిపోయాడు. ఇప్పుడు సుబ్బారావు పద్యాలు వ్రాస్తున్నాడు. అన్నీ తన ప్రేయసిని గురించే. అన్నీ విరహగీతికలు. ప్రేమ జబ్బులో పడితే కవిత్వం దానంతటదే ప్రవహిస్తుంది. శాస్త్రిగారి నడిగి పద్యాల సమగ్ర జీవిత చరిత్ర తెలుసుకొని, ఛందోబద్ధంగా పిచ్చిగా అల్లుతున్నాడు సుబ్బారావు. ఆంధ్రదేశంలోని గొప్ప కవులంతా ఒకప్పుడు ప్రేమలో పడి కవిత్వం నేర్చుకొని గొప్పవారయ్యారని సుబ్బారావు చెప్పాడు. పరీక్షలకు కావలసిన "తెలుగు సాహిత్య" పరిచయమున్న నాకు ఇవన్నీ నిజాలో కావో తెలియలేదు.

సుబ్బారావు ఒక కావ్యం వ్రాసి దాన్ని తన ప్రేయసికి అంకితం యిచ్చాడు. ఆ పద్యాలు నా ముందు చదివి, అభిప్రాయమివ్వమని నన్ను వేధించుకతినేవాడు. ఇక సుబ్బారావు ప్రేమజబ్బు మాన్పడానికి నా తరంగాదని. వాడి మానాన వాణ్ణి విడిచిపెట్టాను. ఇంతా సరళ అతని కొక ప్రేమలేఖనూడ వ్రాసినట్లు లేదు.

ఆరు మాసాలు గడిచిపోయాయి. ఒకనాడు సుబ్బారావు రాత్రి పది గంటలకు నా రూముకు వచ్చాడు. అతని ముఖం చూస్తే ఏదో పోగొట్టుకొన్న వాడివలె ముఖం చాల దైన్యంగా వుంది. ముఖంలో విషాదరేఖలు అలముకొని ఉన్నాయి.


"ఏంరా, ఇంత రాత్రప్పుడు ఏం కొంప మునిగిందని వచ్చావురా?" అన్నాను.

"కొంపే మునిగిందిరా, దారీ తెన్నూ తోచడంలేదు. నా హృదయం బ్రద్దలై పోతున్నది. కళ్లు చీకటు కమ్ముతున్నాయి. ఇంతా అసలు సంగతి తెలియదా?"

వాడి పైత్యపు మాటలు నాకు మామూలే. అందువల్ల నేనంత ఆశ్చర్యపడలేదు. "అసలు సంగతేమిటిరా?" అన్నాను.

"సరళకు ఈ నెల శాస్త్రోక్తంగా వివాహమైందిరా!" అంటూ నన్ను కౌగలించుకొని ఏడ్చాడు. నా గుండె నీరైపోయింది. వాణ్ణి ఎట్లా ఓదార్చాలో నాకు తెలియలేదు.

"నే నింక బ్రతుకలేనురా. ఎలా జీవించేది? నా హృదయం భగ భగమని మండిపోతూంది. సరళ, నా జీవిత ఏకైక నాయకి కనుమరుగైంది. ఏంచేసేది?" అంటూ ఏడుస్తూనే వున్నాడు.



"నే నింక బ్రతుకలేనురా. ఎలా జీవించేది ?" అన్నాడు సుబ్బారావు

ఏ దేవన్నా అఘాయిత్యం చేస్తాడోనని నాకు భయంగానే వుంది. వాణ్ణి ఓదార్చి పడుకోబెట్టేసరికి మా తాతలు దిగివచ్చారు.

అప్పటినుంచీ సుబ్బారావులో మార్పు కనపడుతూ వచ్చింది. ఎప్పుడూ ఆలోచిస్తూ ముభావంగా వుంటూ వుండేవాడు. మళ్ళీ పద్యాల ధ్యాసలో పడ్డాడు. సౌశీల ఇష్టం లేని పెళ్ళి చేశారని, తననే ప్రేమించిందని, ఆమె వివాహం చేసుకొనేటప్పుడు తనకోసం ఏడ్చి, ఏడ్చి కళ్ళు ఎర్రనై, వాచిపోయాయని, తల్లిదండ్రుల నిర్బంధంతో విధిలేక మంగళసూత్రం కట్టించుకొన్నదని సుబ్బారావు పద్యాలు వ్రాస్తూవచ్చాడు. ఇంకా ఆమె ప్రేమిస్తున్నదనే అందరితోను చెప్పడం మొదలు పెట్టాడు.

ఈ సంగతి కాలేజీలో చాలామందికి తెలిసిపోయింది. కాలేజీలో అతణ్ణి ఎగతాళి పట్టించడం మొదలు పెట్టారు. ఒక విధంగా సుబ్బారావు పిచ్చివాడివలె తయారయ్యాడు. ఇతర్లు ఎగతాళి పట్టిస్తున్నారని అతను తెలుసుకోలేక వాళ్ళకి తన సోది వెళ్ళబోసుకొనేవాడు. బాధపడే వాళ్ళనే మనుషులు ఇంకా బాధిస్తారు. సుబ్బారావుకు ముఖం తప్పించి తిరగడం మొదలు పెట్టాను.

ఎండాకాలపు సెలవలు మూణ్ణెల్లు తరువాత మరలా కాలేజీలో ప్రవేశించాను. ఈ మూణ్ణెల్లూ సుబ్బారావు సంగతే తెలియలేదు. పాపం! అతణ్ణి ఆ సంవత్సరం డిటెయిన్ చేశారు. కాలేజీలో కూడ అతను కనపడటం లేదు. బహుశ చదువు మానేసివుంటాడనుకొంటాను.

కాలేజీకి టైమైందని త్వరగా పోతున్న నామీద ఎవరో చెయ్యివేశారు. ఆ ఆకారాన్ని జూచి నాకే భయం వేసింది. ఆ చేతిని విదిలించికొట్టాను! అతను దీనంగా నావైపు జూచి, "నన్నే గుర్తుపట్టలేక పోయావటరా. సుబ్బారావును గదూ!"

నా ఆశ్చర్యానికి అంతంలేకుండా పోయింది. లోతుకు పోయిన కళ్ళు, పెరిగిన గడ్డం, తైల సంస్కారంలేని శిరోజాలం—

(మిగతా 64 వ పేజీలో)

## డాక్టరు చేతి వ్రాత

★

ఒక అందమైన అమ్మాయి ఒక మందుల షాపులోకి తక్కి—తక్కి— నడిచి వెళ్ళి అక్కడున్న గుమాస్తాతో మేనేజరును చూడడానికి వచ్చానని చెప్పింది. ఇంతలోకే మేనేజరు ప్రత్యక్షమవటం చూసి యువతి వుప్పొంగిపోయింది.

"మీరు నాకీ వుత్తరం చదివి పెట్టగలరా! అది నా ప్రియునివద్దనుంచి వచ్చింది. ఆయన ఒక డాక్టరు లెండి!"

# చెట్టు చేసిన....

(20 వ పేజీ తరువాయి)

ఆ మొక్క ఎదిగి మరిది ఒక మహా బూరుగు వృక్షం అయింది. ఇదీ సంగతి. మొదట మానవుడిగా ఉన్నాను. తర్వాత మృగంగా మారాను. మృగంగా ఉంటూ మట్టిలో కలిసి పోయాను. మళ్ళీ మట్టిలోనుంచి పుట్టి పెరిగి ఒక మహావృక్షాన్నయ్యాను. నన్ను ఆశ్రయించి నాయొక్క వివిధ శాఖోపశాఖలను చేరి అనేక పక్షులు నివసిస్తూ ఉంటాయి. నా నీడలో అనేక జంతువులు, మనుష్యులూ నిలిచి విశ్రాంతి తీసుకొంటూ ఉంటారు. జంతువులు నా నీడలో నుంచొన్నంతసేపూ నేను సంతోషించనుగాని మానవులు ఎవరైనా వచ్చి నుంచుంటే మాత్రం గజగజ లాడి పోతూ ఉంటాను. ఏమంటే వీళ్ళు ఉన్నట్టుండి నన్నాశ్రయించి ఉన్న పక్షిజాతుల్ని గాని జంతు సమూహాల్ని గాని హింసించి చంపి తింటుంటారు. ఈ విలాసానికి అర్థమేమిటో మరి! నీ మిత్రుడు నాక్కూడా ఇక నిద్రించి లేవనా నే బయటికి రావటానికి. వచ్చి నాగనే వినా నొకడు అప్పటికి పూర్వమే నన్నాశ్రయించి నివసిస్తున్న గువ్వ జంటలో నొకదాన్ని తన వశం చేసుకొన్నాడు. ఆ రెండవ దిట్ట దాని గురించి ఏ విధంగా బాధపడుతుందో ఊహించిన హృదయం నా కోసేదు.... సరే! ఇదీ నాయొక్క వృత్తాంతం అంతా. నా ఆత్మ మానవరూపం దాల్చి నీతో ఇదంతా వినిపించింది. ఇక నీ యిష్టం" అని అదృశ్యమై పోయాడా ముసలి మనిషి.

నేను ఉలిక్కిపడి లేచాను. రెండు జాము లైన వచ్చి ఆ మహావృక్షాన్ని చూశాను. కలలో కనిపించిన ముసలివాడు చెప్పినదంతా జ్ఞప్తికి తెచ్చుకొన్నాను. రెండు చేతుల్లో ఉన్న తుపాకీ తీసుకొని దానిని దీర్ఘంగా చూస్తూ వచ్చేశాను. ఆ నాటినుంచి తుపాకీ బయట పెట్టలేదు. ఆ నాటినుంచే మాంసం కూడా తినటం మానేశాను. ఆ సంఘటనను మరి మరిచిపోలేను. ఆ వృక్షం నా పాలిటి బోధి వృక్షం. అందుకే నా దృష్టిలో అది అత్యుత్తమమైనది. ఆ ప్రాంతాలకు వెళ్ళినప్పుడల్లా నన్ను సంస్కరించిన ఆ మహావృక్షాన్ని దర్శించి మరీ తిరిగివస్తాను. ★

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO at the "Indian Express" Press, Old Madras Club Compound "Clubhouse," Mount Road, Madras

# జీవన్మృతుడు

(31 వ పేజీ తరువాయి)

అబ్బా! చూడ్డాని కెంత వికృతంగా వున్నాడు. ప్రేమ అతణ్ణి ఏ స్థితికి తెచ్చింది. పాపం! ఎప్పుడో అన్నం తిన్నట్టున్నాడు. ప్రక్కనున్న హోటల్ కి తీసుకుపోయి కాఫీ యిప్పించి, సంగతి సందర్భాలు అడిగాను. సుబ్బారావు యిట్లా మొదలు పెట్టాడు. "నీకు చెప్పానుగదూ సరళ నన్నెన్నటికీ మరచిపోదని. ఈ నిరాశా జీవితాని కన్నా సరళను తీసుకురావాలని నిశ్చయించుకొన్నాను. నేను రమ్మంటే ఆమె అందర్నీ వదలి వచ్చేస్తుందని నా నమ్మకం. అందువల్లే వాళ్ళ అత్తవారి ఊరికి ప్రయాణమయ్యాను. రైల్లో కూర్చున్నానన్నే గాని, ధ్యాసంతా సరళ మీదనే. పాపం! నాకోసం తపించి ఎంత చిక్కిపోయిందో ననుకొన్నాను. ఈనాటికి ఆమెను వెంటబెట్టుకురావాలనే నిర్ణయించుకున్నాను. ఆ వూళ్ళో సరళ అత్తగారి యిల్లు కనుక్కోవటం ఏమంత కష్టమైందిగాదు. వాళ్ళు ఆ ప్రాంతంలో చాల పేరున్నవాళ్ళు. రెండు మూడు రోజులు వాళ్ళ సమ్ముంచుకోడా తేగా నా. లోపలి కెళ్ళటానికి ధైర్యం చాలేదు. నాలుగో నాడు ఆ దారిన పోతున్న నన్ను మేడమీద వున్న సరళ జూచి యింటికి తీసుకురమ్మని పనిమనిషిని పంపింది. నాకానాటి సరళ నన్ను ప్రేమించకపోతే అలా ఎందుకు పిలిపిస్తుందని నీవే చెప్పాలి. పాపం! ఆమె ఫ్రక్కింటికి వచ్చి చాల రోజులైందట. అందువల్ల ఇప్పటివాళ్ళ క్షేమ సమాచారాలు, మన కాలేజి సంగతులు అడిగి తెలుసుకొంది. ఆమె నాకు కాఫీ ఫలహారాలు యిచ్చి, ఆదరించింది. ఇంట్లో నాస్తిమూడి నన్ను గౌరవంగా నే చూశారు. కాని నా ప్రేమ సంగతి ఆమె ముందు ఎట్లా ఎత్తాలో అర్థంగాక తికమకపడ్డాను. ఇంతలో ఆమె భర్త వచ్చాడు. నన్ను అతనికి పరిచయం చేసింది. ఏమీ తోచక వస్తానని చెప్పి గదమ దిగుతుండగా, "వీలుంటే ఎప్పుడైనా రాండి" అని ఆమె భర్త అన్నాడు. మరలా ఆమెను కలుసుకోవాలను కొన్నాను. మూడు రోజుల తరువాత వాళ్ళ యింటికి వెళ్ళి అడిగితే, వాళ్ళు బెంగుళూరు పోయారని చెప్పారు. ఇంక చేసేదిలేక తిరిగి వచ్చేశాను. నిజంగా ఆమె ఇంకా నన్ను ప్రేమిస్తున్నదిరా. పూర్తిగా కన్నా ఆమె కొంచెం లావైంది," అని వాడి కథ ముగించాడు.

వీడికింకా ఈపిచ్చి ముదిరిపోలేదేమోనని నాకు బెంగగా వుంది. ఆమె ప్రేమిస్తున్నదని చెప్పటానికి ఆస్కారమే లేదు. కాలేజీ స్నేహితుడు గదా అని సరళ వారిని వాళ్ళింట్లో పిలిచి స్వంత వూరి సంగతులు అడిగి వుంటుంది. సరళ పై వుండు మనుకొని యింట్లో వాళ్ళంతా ఆదరించి వుంటారు. ఇక వీడిమీద ప్రేమకు ఆస్కారం ఎక్కడిది? నేనేం చేయగలనా అని ఆలోచించాను. ఏదీ తెలుపక "మళ్ళా కలుద్దాం: కాలేజీ కైమైంద"ని వెళ్ళిపోయాను.

మళ్ళా సుబ్బారావు మూడు నెలలవరకూ కనపడలేదు. సరళ ధ్యాసలో చనిపోయిందని కాలేజీలో అనుకోవటం యిదగా విన్నాను. అది నిజమే అయింది.

సుబ్బారావుకు మాత్రం అప్పుడే మతి చలించినట్టుంది. "నాకోసం ఆమె ఏడుస్తుంది, తపిస్తుంది; తిండి కోసలేదు, చనిపోయింద"ని అంటుంటాడు. ఇప్పుడు అందరూ అతణ్ణి పిచ్చివాడంటారు. చినిగిన చొక్కాలు కట్టుకొని వూరంతా తిరుగుతుంటాడు. అతనికి గమ్యస్థానమంటూ లేదు. ఎవరైనా దయతలచి కాఫీ యిప్పిస్తే వాళ్ళను పద్యాలలో యిటీ, గద్యాలలో తన్నుకొంటే ఆటూ నాలుగు తిరాలను ఇటూ నాలుగు తిరాలును పాగ ఉన్నాడు. ఎప్పుడైనా మీరు ఆ వూరు వస్తే సుబ్బారావు మీకు కనపడుతాడు. ★

